


www.suryaa.com

# సూర్య

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,6 ఆగస్టు 2025

8 పేజీలు


### సంక్షేమంతో పాటు - సాయంతోనే

# పేదరిక నిర్మూలన

**- స్వచ్ఛంధంగా వచ్చిన వాళ్లే మార్గదర్శులు : 19 నుంచి పీ-4 అమలు**




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పేదరిక నిర్మూలనకు చేపడుతున్న జీరో పావర్టీ–పీ4 లక్ష్యం 2029 నాటికి సాకారం అవుతుందని.ఇదే మొదటి అడుగు అవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు.మంగళవారం సచివాలయంలో పీ4పై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎమ్మెల్యేలు, కలెక్టర్లు ,ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఏలూరు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, సిపివో వాసుదేవరావు, డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు, జిల్లా మత్స్యశాఖ అధికారి నర్సయ్య, పశుసంవర్ధకశాఖ జెడిగోవిందరాజులు,సమగ్ర శిక్షా అభియాన్ ఎపిసి పంకజ్ కుమార్,జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్‌భాషా, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో చేపట్టిన పీ4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.ఈనెల 19వ తేదీ నుంచి పీ4 అమలు చేయాలని నిర్ణయించామ న్నారు. ‘పేదరిక నిర్మూలనలో భాగంగానే పీ4 కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యమన్నారు. సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ప్రధాన ఉద్దేశ్యమన్నారు. మార్గదర్శుల నుంచి చిన్న ఆసరా పేదలకు కొండంత అండ అవుతుందన్నారు.డబ్బుతో పాటు. సాయం చేసే వారు కూడా మార్గదర్శులేనని ఆయనపేర్కొన్నారు. బంగారు కుటంబాలకు కావాల్సింది ఎమోషనల్ బాండింగ్, చేయూత మాత్రమే. సీఎస్సార్ నిధులతో బిల్ గేట్స్, వేదాంత లాంటి సంస్థలు పనిచేస్తున్నాయన్నారు. వీటికి మించి కుటుంబాలను ఆదుకోవటమే లక్ష్యంగా పీ4 కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రజలే ఆస్తిగా జీరో పావర్టీ మిషన్ అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బంగారు

- తరువాయి 2లో..

### అభివృద్ధిలో

# అగ్రస్థానంలో పాలకొల్లు

**- ఏడాదిలో రూ.450 కోట్లతో అభివృద్ధి పనులు**

**- గత వైసిపి పాలనలో విధ్వంసం,కక్షలు,అరాచకాలు : మంత్రి ‘నిమ్మల ’**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** అభివృద్ధిలో పాలకొల్లు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేలా అహర్నిశలు పనిచేస్తున్నానని. ప్రభుత్వపరంగా ఇరిగేషన్‌శాఖ పరంగా,పార్టీపరంగాఎన్ని కార్యక్రమా లు ఉన్నప్పటికీ పాలకొల్లు అభివృద్ధి అజెండాగా విశ్రాంతి లేకుండా శ్రమిస్తున్నట్లు రాష్ట్ర జల వనరుల అభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ నిమ్మలరామా నాయుడు తెలిపారు. స్థానిక కార్యాలయంలో మంగళ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజక వర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి చేస్తున్న కృషిని వివరించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విధ్వంసానికి,అసంపూర్తిగా నిలిచిపోయిన పనులతో పాటు కొత్త పనులు పైన దృష్టి పెట్టినట్లు తెలిపారు.అందులో భాగంగానే ఏడాదిలో అన్ని శాఖల పరంగా అభివృద్ధి పనులు జరుగుతున్నవి జరగబోయేవి కలిపి మొత్తంగా 952 పనులకు 450 కోట్ల వరకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. నా ఇరిగేషన్ శాఖ నుంచే 150కోట్లు వరకు ఉందన్నారు. పంచాయతీరాజ్ శాఖ నుంచి 34కోట్లు, గ్రామాల్లో మంచినీటి సరఫరా అభివృద్ధికి 37 కోట్లు, ఆర్ అండ్ బి 46.58 కోట్లు,పాలకొల్లు మున్సిపాలిటీ 22 కోట్లు,పబ్లిక్ హెల్త్ శాఖ 120 కోట్లు,ఎలక్ట్రికల్ శాఖ 19కోట్లుతో పెద్ద ఎత్తున పనులు జరుగుతున్నాయి అన్నారు. ముఖ్యంగా 14 కోట్లతో

- తరువాయి 2లో..

### పి-4కు స్వచ్ఛంధంగా

## వచ్చినవాళ్లే మార్గదర్శులు




**- వీడియో కాన్ఫరెన్సులో**
**ఇంచార్జి కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**

**భీమవరం,మేజర్‌న్యూస్ :** మంగళవారం సచివాలయంలో పీ4పై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. భీమవరం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఇన్చార్జి కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు చేపడుతున్న జీరో పావర్టీ–పీ4 లక్ష్యం 2029 నాటికి సాకారం అవుతుందని, ఇదే మొదటి అడుగు అవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు. ఈ నెల 19వ తేదీ నుంచి పీ4 అమలు చేయాలని ఈ సమీక్షలో నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన పీ4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.“పేదరిక నిర్మూలనలో భాగంగానే పీ4 కార్యక్రమాన్ని చేపట్టాం.

**మార్గదర్శుల ఎంపిక స్వచ్ఛందమే** – ‘బంగారు కుటుంబాలను ఆదుకోవటంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగావాలంటరీగానే జరుగు తోంది. ఎక్కడా ఎవరిపైనా బలవంతం

- తరువాయి 2లో..

### ఆర్థిక అసమానతలు

## తొలగించేందుకు పీ-4

**- సిఎం వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి**



**వెలగపూడి/ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర సచివాలయం వెలగపూడి నందు పి-4 కార్యక్రమంపై మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి తన క్యాంపు కార్యాలయం నుండి పాల్గొని జిల్లా ,నియోజకవర్గానికి సంబంధించి పి-4 కార్యక్రమం గురించి వివరించడం జరిగింది. మంత్రి పార్థసారథి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా అమలు చేయని విధంగా మన రాష్ట్రంలో సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించేందుకు పీ-4 కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నదన్నారు. పీ4 కార్యక్రమాన్ని ప్రజలు బాగా అర్థం చేసుకున్నారని మార్గదర్సులు కూడా స్వచ్ఛందంగాఈకార్యక్రమంలో భాగస్వాములు అయ్యేందుకు ముందుకు వస్తున్నార న్నారు. నూజివీడు నియోజకవర్గంలో 15 వేల కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించడం జరిగిందని, 95 శాతానికి పైగా నీడ్ బేస్డ్ సర్వే పూర్తయింది అన్నారు. ఆగిరిపల్లి లో నితిన్ కృష్ణ కన్స్ట్రక్షన్స్ సంస్థల సంబంధించిన కొలుసు నితిన్ కృష్ణ 50 కుటుంబాలకు పైగా దత్తత తీసుకుని ఆ కుటుంబాలకు

- తరువాయి 2లో..

### రూ.3.7 కోట్లతో

## రోడ్ల నిర్మాణం

**పనులు పరిశీలించిన కేంద్ర మంత్రి వర్మ**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం పట్టణంలోని ఐదో వార్డ్ పరిధిలోని నరసయ్య అగ్రహారంలో సుమారు రూ.3.70 కోట్లు వ్యయంతో నిర్మించబడుతున్న రోడ్డు, సెంట్రల్ లైటింగ్, డివైడర్, డ్రైనేజీ నిర్మాణ పనులను కేంద్ర ఉక్కు ,భారీ పరిశ్రమలశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మంగళవారం సాయంత్రం పరిశీలించారు.కుమ్మరవల్లి రోడ్‌లో ఆర్టీసీ డిపో అవుట్ గేట్ కార్నర్ నుంచి దుర్గ కర్రీ పాయింట్ వరకు ఇప్పటి వరకూ ఉన్న 6మీటర్ల రోడ్డును11.6మీటర్లకు విస్తరించి, మధ్యలో సెంట్రల్ డివైడర్,లైటింగ్

- తరువాయి 2లో..

# స్మార్ట్ మీటర్స్ తొలగించాలని సిపిఎం నాయకులు ధర్నా




**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** విద్యుత్తు చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్స్ తొలగించాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అగిరిపల్లి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అగిరిపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద మంగళవారం సిపిఎం నాయకులు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ శివ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు స్మార్ట్ మీటర్స్ ను పగలగొట్టండి మేము అధికారంలోకి వస్తే కరెంట్ చార్జీలు పెంచమని ప్రజల్ని నమ్మించి మోసం చేశారని అన్నారు. అధికారం రావడం కోసం అబద్దాలు చెప్పి,సూపర్ సిక్స్ సంపద సృష్టి అన్నారు. అది కేవలం పేద ప్రజలు పై భారాలు మోపి సంపద సృష్టించడమా అని ఆయన మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో మోసపూరిత మాటలు ప్రజలను మభ్యపెట్టే అబద్ధాలు చెప్పి మీకు ఎవరైనా స్మార్ట్ మీటర్లు బిగించినట్లయితే వాటిని ఒడదీసి పగలగొట్టండి అధికారంలోకి మేము వచ్చాక ఎవరి మీద ఎటువంటి చర్యలు తీసుకున్న మేమున్నామని చెప్పి నమ్మబలికించి,ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కార్పొరేటర్ మోజులో కమిషన్ల ఆశపడి ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే కేంద్ర రాష్ట్ర,ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలపై ఆలోచన చేసి చర్యలు తీసుకోకపోతే ఆందోళన తీవ్రస్థాయిలో ఉద్యమం చేస్తామని తెలిపారు. మండలంలో పెరిగిన విద్యుత్ చార్జీలు ,పెంచిన ట్రూ ఆఫ్ చార్జిలు తగ్గించాలని మరియు విద్యుత్ స్మాట్ మీటార్లు బిగించరాదని ,బిగించిన స్మార్టు మీటర్ల లను తీసివేయాలని మంగళవారం అగిరిపల్లి సెంటర్లో కరపాత్రలు పంపిణీచేసి ,తర్వాత పెద్దకోటై సెంటరులో ధర్నానివహించి, సబ్స్టేషన్ ఇంచార్జ్ కు వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అగిరిపల్లి గ్రామ కార్యదర్శి జహీంగీర్ భాష ,ముత్యాల నరేశ్ ,.నవీన్ ,కిరణ్ కుమార ,సుబ్బరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అసమానతలు తొలగించేందుకు పీ-4

మొదటిపేజి తరువాయి

అవసరమైన పాడి పశువులు, ఉద్యోగ అవకాశాలు,కుట్టు మిషన్లు,తోపుడు బళ్ళు వంటివి అందించి ఆయా కుటుంబాలు ఆర్థికంగా పురోభివృద్ధి సాధించేందుకు పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిరసనకు నిధులు అందిస్తామని చెప్పారన్నారు. అదేవిధంగా నూజివీడు సీడ్స్ సంబంధించిన వారు కూడా పీ4 కార్యక్రమంలో భాగస్వాములై బంగారు కుటుంబాలకు ఆర్థిక ఆసరా అందిస్తున్నారు అన్నారు. ఏలూరు జిల్లా కలెక్టర్,జిల్లా యంత్రాంగం పీ- 4 కార్యక్రమంలో బాగా పనిచేస్తున్నారని,జిల్లాలో 50 శాతానికి పైగా బంగారు కుటుంబాలను మార్గదర్శులకు అనుసంధానం చేశారన్నారు. నూజివీడు నియోజకవర్గంలో అగ్ని ప్రమాదాల కారణంగా నష్టం కలిగిన కుటుంబాలకు 5వేల రూపాయలు చొప్పున తన సొంత నిధులు అందిస్తున్నట్లు మంత్రి పార్థసారథి చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ పీ4 కార్యక్రమాన్ని మరింత మెరుగ్గా అమలు చేసేందుకు అవసరమైన విన్నుత్నమైన ఆలోచనలను తన దృష్టికి తీసుకురావాలన్నారు. పీ4లో చేపట్టిన కార్యక్రమాల ఫోటోలు వివరాలను వెబ్సైట్లో పొందుపరచాలన్నారు.పీ4 కార్యక్రమంలో రాష్ట్రంలోని 26 జిల్లాలలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాలలో చేపట్టిన ఉత్తమమైన పద్ధతులను తన దృష్టికి తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు.

## రూ.3.7 కోట్లతో రోడ్లు నిర్మాణం

మొదటిపేజి తరువాయి

సిస్టం, రెండు వైపులా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంజనీర్ త్రినాధరావు కేంద్రమంత్రి శ్రీనివాస వర్మకు రోడ్డు పనులు జరుగుతున్న వివరాలు తెలియజేశారు. ప్రస్తుతం రోడ్డువిస్తరణ,అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాల మార్పిడి పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు వేగంగా సాగుతున్నాయని ఆయన మంత్రికి వెల్లడించారు. పరిశీలన అనంతరం కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ పనుల జరుగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, నరసయ్య అగ్రహారంలో రోడ్డు నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుతో ఈ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని శ్రీనివాస్ వర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరాజు, షేక్ మొహద్దీన్, గోవర్ధన్, కాంట్రాక్టర్ మన్నే సతీష్ తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ అంబులెన్స్ ఢీకొని ఇద్దరి మృతి



ఉంగుటూరు,మేజర్ న్యూస్ : రాంగ్ రూట్లో వస్తున్నద్విచక్ర వాహనాన్ని ఏలూరు నుండి తణుకు వైపు వెళ్తున్న ప్రైవేట్ అంబులెన్స్ ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన చేబ్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని కైకరం గ్రామ సెంటర్లో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను మార్చురీకి తరలిస్తున్నారు.

## ఇన్చార్జి డిటిఓగా ఎంవిఐ నాయక్



తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్: తాడేపల్లిగూడెం మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ ఎస్ ఎస్ నాయక్ ఇంచార్జ్ డి.టి.ఓ గా నియమితులైనారు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గ ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. నాయక్ కు శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలియజేశారు.

## గోడి గ్రామంలో "బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ" కార్యక్రమం

**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలం గోడి గ్రామంలో "బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ" కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో వారి స్వగృహం నందు ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయం నందు జరిగింది. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరిట ప్రజలను ఏ విధంగా మోసం చేసిందో ఇజ్రాయిల్ ప్రజలకు తెలియజేశారు. దీనికి సంబంధించి క్యూఆర్ కోడ్ పోస్టర్ను ఆవిష్కరించారు. దీన్ని స్కాన్ చేయడం ద్వారా చంద్రబాబు నాయుడు చేసిన మోసాలను ప్రజలకు వివరంగా యూట్యూబ్ ద్వారా తెలుసుకోవచ్చు. ప్రతిఒక్కరూ తమ స్మార్ట్‌ఫోన్ ద్వారా ఈ క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసి ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలను ఏవిధంగా మోసం చేస్తుందో తెలుసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొనుకు బాపూజీ, ఎంపీపీ ఇళ్ళ శేషారావు, జెడ్పీటీసీ గౌతమి మహేష్, వైస్ ఎంపీపీ వడ్డీ గంగ, బళ్ల శ్యామ్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షులు దొమ్మేటి వెంకటేశ్వర రావు, గ్రామ కమిటీ సెక్రటరీ రేవుశ్రీను, కడలి ప్రసాద్, జల్లి ఏడుకొండలు, చెవల శ్రీను, కుక్కల అర్జునరావు, సర్పంచులు రాకపు విజయలక్ష్మి, బర్రె సీతారత్నం, ఎంపీటీసీ రాజేశ్వరి, చింతా రామకృష్ణ, నాతి శ్రీను, తిక్కా ప్రసాద్, పల్లి జేమ్స్, రేవు సుందరరావు, కర్రి వెంకన్న, సాధనాల శ్రీను, ఈతకోట సతీష్, బొంతు శ్రీను, పెనుమాల విక్రమ్, నిమ్మకాయల శేఖర్, గుర్రం నాగరాజు, ఉందుర్తి ప్రసాద్, బొమ్మి ప్రసాద్, మల్లవరపు శ్రీను, బుంగ శేఖర్, బొమ్మి బాలు, నేదునూరి ప్రశాంత్, అకుమర్తి దుర్గారావు, వైకాపా నాయకులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్షేమంతో పాటు - సాయంతోనే పేదరిక నిర్మూలన

మొదటిపేజి తరువాయి

కుటుంబాలను ఆదుకోవటంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా వాలంటరీగానే జరుగుతోందన్నారు. ఎక్కడా ఎవరిపైనా బలవంతం లేదు. మార్గదర్శుల ఎంపికలో ఎక్కడా వ్యతిరేకత రాకూడదు. ఎవరినీ బలవంతం చేయొద్దు. మానవత్వం ఉండే వారే ఇందులో చేరతారన్నారు. మంచి కార్యక్రమాలను అడ్డుకు నేందుకు కొందరు వ్యవహరిస్తారన్నారు. ప్రజల మనస్సుల్లో దీనిపై వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నిస్తారని, గతంలో జన్మభూమి, శ్రమదానం, నీరు-మీరు ఇలా ఏ కార్యక్రమం చేపట్టినా ఇదే విధంగా విమర్శించారన్నారు. నేను ఇలాంటివి పట్టించుకోను. కొందరికి ఆర్థిక వనరులు ఉన్నా పేదల్ని ఆదుకోవడానికి మనస్సు రాదు. కొందరికి మనస్సు ఉన్నా సమయం ఉండకపోవచ్చు. ఇలాంటి వారిని గుర్తించండి. పీ4 వేదిక ఉందని చెప్పండి అని సిఎం చంద్రబాబు ఆదేశించారు.

## అభివృద్ధిలో అగ్రస్థానంలో పాలకొల్లు

మొదటిపేజి తరువాయి

దమయపర్తి డ్రైన్, 12 కోట్లతో గోదావరి ఏటుగటు ప్రతిష్ట పనులు, 25 కోట్లతో పాలకొల్లు- మార్టేరు ఆర్ అండ్ బి రహదారి విస్తరణ, రెండు విద్యుత్ సబ్ స్టేషన్లు,పంట,మురుగు కాలువల పనులు,కాలువల వెంబడి గ్రావెల్ రహదారులు, బెజవాడ కోడు ప్రక్షాళన, వందకు పైగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, గ్రామాల్లో సిమెంట్ రహదారులు ఇలా ఎన్నో పనులు చేపట్టామన్నారు. కొత్తగా గోదావరిపై కనకాలంక గ్రామంలో 23కోట్లతో వంతెన,ఉల్లంపర్రు వద్ద నర్సాపురం ప్రధానకాలపై ఏడు కోట్లతో వంతెన నిర్మాణాలకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. త్వరలోనే టెండర్లు పిలిచి ఈ పనులు మొదలు పెడతామన్నారు. ముఖ్యంగా పాలకొల్లులో డయాలసిస్ కేంద్రం ద్వారా పేద మధ్యతరగతి వర్గాలకు ఆర్థిక భారంతో దూర ప్రాంతాలకు వెళ్లకుండా సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామనిమంత్రి రామా నాయుడు తెలిపారు. ఎమ్మెల్యే ఎమ్మెల్సీలుపై దాడి వైసీపీ వాళ్ళ విష సంస్కృతి గత వైసిపి ఐదేళ్ల పాలనలో కేవలం రౌడీయిజం, గుండాయిజం, బెట్టింగు, సెటిల్మెంటుల తోనే వైసీపీ వాళ్లు గడిపారని ఎవరైనా అడ్డు వస్తే బ్లేడు బ్యాచి, గంజాయి బ్యాచులతో దాడికి పాల్పడేవారు అన్నారు. ముఖ్యంగా వేలాది మంది యువత జీవితాలను నాశనం చేసిన బెట్టింగ్ కార్యాలపాలను పెద్ద ఎత్తున రాజకీయ ముసుగులో వైసీపీ నాయకుడు యడ్ల తాతాజీ,అతను సోదరుడు నాగేశ్వరరావు తదితరులు నిర్వహించారని కొట్లాది రూపాయల కార్యకలాపాలు జరగడంతో పాటు 23 కోట్లకు పైగా వీరికి చెందిన బంకుల్లోకి చేరినట్లుగా పోలీసు రికార్డులో నమోదు అయిందన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉన్నమట్ల కబర్ధి,కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు,గండేటి వెంకటేశ్వరరావు,బోణం చినబాబు,పాముల రజిని కుమార్,గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు,మామిడి శెట్టి పెద్దిరాజు,బోనం నాని,తుల రామ లింగేశ్వర రావు, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్, పొట్నూరి శ్రీనివాస్, ధనాన్ని సూర్య ప్రకాష్,చినిమిల్లి గణపతి, బందెల భాస్కరరావు, వట్టం గణేష్, బొప్పన హరి కిషోర్, వల్లపు శ్రీనివాస్ దుగ్గిన రాము,గాది వెంకన్న తదితరులు మాట్లాడారు

## పి-4కు స్వచ్ఛంధంగా వచ్చినవాళ్లే మార్గదర్శులు

మొదటిపేజి తరువాయి

లేదు. మార్గదర్శుల ఎంపికలో ఎక్కడా వ్యతిరేకత రాకూడదు. ఎవరినీ బలవంతం చేయొద్దు. మానవత్వం ఉండే వారే ఇందులో చేరతారు. కొందరికి మనస్సు ఉన్నా సమయం ఉండకపోవచ్చు. ఇలాంటి వారిని గుర్తించండి.. పీ4 వేదిక ఉందని చెప్పండి. ఆర్థిక అసమానతలు మరింతగా తగ్గాలి. ఇవి పెరిగితే సమాజానికి మంచిది కాదు. ఇవాళ బంగారు కుటుంబంలో సాయం పొందిన వారే రేపు మార్గదర్శి కావచ్చు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందుకుంటూనే బంగారు కుటుంబాలకు అదనపు సాయం పీ4 ద్వారా అందుతుంది. విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలను కలిసి వారిలో ఆలోచనను రేకెత్తించండి."అని సీఎం సూచించారు. "ఇప్పటి వరకూ 9,37 ,913 బంగారు కుటుంబాల ఎంపిక పూర్తి అయింది. 1,03, 938 మంది మార్గదర్శులను గుర్తించాం. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల బంగారు కుటుంబాలకున్న అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాం అన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటరీగా పాల్గొనవచ్చు అని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, సిపిఓ కె.శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లు మాకొద్దు బాబోయ్ అంటూ సిపిఎం ధర్నా



**యలమంచిలి,మేజర్‌న్యూస్:** స్మార్ట్ మేటర్లు మాకొద్దు బాబోయ్ అంటూ య లమంచిలి సబ్ స్టేషన్ వద్ద మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి బాలరాజు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం తొమ్మిది సార్లు కరెంట్ చార్జీలు పెంచి రూ. 32 వేలకోట్లు ప్రజలపై భారంవేసిందన్నారు. ఇక విద్యుత్ చార్జీలు పెంచబోమని బిజెపి టిడిపి జనసేన ఎన్నికల ముందు మాయమాటలు చెప్పి గద్దెనెక్కరన్నారు. ప్రతిపక్షంలో ఉండగా లోకేష్ స్మార్ట్ మీటర్లు పగలగొట్టండని పిలుపునిచ్చారన్నారు. స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజా సొమ్ము కొల్లగొట్టి అదానీ జేబులు నింపేందుకే ప్రభుత్వం ప ప్రయత్నిస్తోందన్నారు వేల కోట్లు ప్రజలపై భారం వేసిందన్నారు. వైసీపీ బాటలోనే కూటమి ప్రభుత్వం పయనిస్తోందని దియబట్టారు అనుమతి లేకుండా స్మార్ట్ మేటర్ బిగిస్తే ప్రజలంతా ఉద్యమించి అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. తొలుత సిపిఎం కార్యకర్తలు, ప్రజలు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగాపెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం స్మార్ట్ మీటర్లు బిగించరాదంటు సంబంధిత ఎలక్ట్రికల్ అధికారులకు మెమోరాండం సమర్పించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.జార్జి, సిఐటి యు మండల కార్యదర్శి దేవా సుధాకర్, కుల వివక్షత వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు గొల్ల ఏడుకొండల శ్రీనివాస్, , ఎం సుబ్బారావు, ఎం. ఆంజనేయులు, ఎ. రత్నం జి చక్రపాణి ఎస్ భాస్కర రావు మల్లుల కోటేశ్వరరావు, ఉదయ్, యుటిఎఫ్ నాయకురాలు ఎస్. జయప్రభ ఐద్వా నాయకులు ఎం. జయశ్రీ బి. సుగుణ, ఎస్ సరోజినీ, ఎం మరియమ్మ తదితరులు పాల్గొన్నారు

# దేశానికి వెన్నుముక రైతు



**కైకలూరు, మేజర్‌న్యూస్** : కైకలూరు మండలం రాచపట్నం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్య క్రమం గ్రామ సర్పంచ్ అల్లూరి మంగారవు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏ డి ఏ పార్వతి ఏవో ఆర్. దివ్య విచ్చేసారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జక్కుల విజయ్ కుమార్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వాసిపల్లి సతీష్ ఖన్నా , అందుగల వెంకట రత్నం, కొంతమంది రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్వతి మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నుముక రైతు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, వ్యవసాయంలో మేలుకోవాలి పాటిస్తేనే దిగుబడి వస్తుందని రైతులకు ఏ ఇబంది వచ్చిన డిపార్ట్మెంట్ తరుపున అందుబాటులో ఉంటామన్నారు. విజయ్ మాట్లాడుతూ రాత్రి పగలు అనే తేడా లేకుండా కష్టపడి ధాన్యాన్ని పండించే రైతు ను గౌరవించుకోవడం మన అందరి భాద్యత అన్నారు. ఈ సందర్బంగా కొత్తగా వచ్చిన అజ్గరి బేగం ను పూల గుచంతో విజయ్, మంగారవు సతీష్ వెంకటరత్నం సత్కరించారు.అజ్గరి మాట్లాడుతూ రైతులకు అందుబాటులో వుంటానని, నన్ను ఇంతగా గౌరవించిన నాయకులకు, రైతులకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్,బిస్కెట్‌లు పంపిణీ



**వీరవాసరం,మేజర్ న్యూస్ :** కాపు సర్వీస్ క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో పల్లపు వీధి,మద్దాల వారి వీధి, కోమటి చెరువుగట్టు గల ఎలిమెంటరీ స్కూల్లో విద్యార్థులకు నోట్ బుక్స్, బిస్కెట్ ప్యాకెట్లు పంచడం జరిగింది. కార్యక్రమంలో సర్వీస్ క్లబ్ అధ్యక్షుడు గుండా రామకృష్ణ, కార్యదర్శి బృందావనం నాగేంద్ర, కోశాధికారి ముఖమట్ల దుర్గాప్రసాద్, వనిత క్లబ్ అధ్యక్షులు బి లక్ష్మి కళ్యాణి, కుంచె వేణు, ఏ అన్నపూర్ణ, ఎం అరుణ, గొర్రె రాధా సులోచన, పంచాయతీ మెంబర్ కుక్కల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా తయారీ కేంద్రాలపై డ్రోన్ కెమెరాలతో దాడులు



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ మరియు సిబ్బంది మంగళవారం మండల పరిధి ఈదర గ్రామం మారుమూల ప్రాంతాలలో నాటు సారా తయారీ కేంద్రాలపై డ్రోన్ కెమెరాలతో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ శుభ శేఖర్ నాటు సారా తయారీ కేంద్రాల వలన ప్రజా ఆరోగ్యంపై ఏర్పడుతున్న ముప్పు నివారణకు చర్యలు తీసుకుంటూ,ఓపెన్ డ్రింకింగ్ మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాల అరికట్టడంలో భాగంగా, గ్రామాల్లో డ్రోన్ ఆధారిత నిఘా వ్యవస్థను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.ప్రజల ఆరోగ్యం మరియు శాంతి భద్రతలను కాపాడటం మా ప్రధాన బాధ్యతని,నాటు సారా తయారీ కేంద్రాలు, అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగుతుందని,చట్టాన్న ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.ఈ ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ చర్యలు గ్రామాల్లో చట్టాన్ని గౌరవించే వాతావరణాన్ని సృష్టించడంలో భాగమని, ప్రజల సహకారం వల్లనే ఇది సాధ్యమవుతుందని కూడా ఆయన పేర్కొన్నారు.

# ఈ - గవర్నెన్స్ యాప్ పట్ల అవగాహన కలిగి ఉండాలి



**పెనుమంట్ర, మేజర్ న్యూస్** :మహిళలు, పిల్లలు భద్రత కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ– గవర్నెన్స్ యాప్ పట్ల అవగాహనకలిగి ఉండాలని పెనుమంట్ర ఈ.ఓ.పి. ఆర్.డి.వల్లభ రాంబాబు అన్నారు.మంగళవారం ఉదయం నెగ్గిపూడి పంచాయతీ కార్యాలయంవద్ద ఈ గవర్నన్స్ అవగాహనా ర్యాలీ ని ఆయన ప్రారంభించారు. ర్యాలీ గ్రామంలోని పలు వీధుల్లోబ్యానర్ తో, నినాదాలు పలుకుతూ సాగింది.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మామిడిశెట్టి ధన లక్ష్మీ, ఉప సర్పంచ్ అల్లం సాయి రెడ్డి, స్థానిక ఎంపిటి సి. పెనుగొండ లక్ష్మీ, సెక్రటరీ గుత్తికొండ వెంకటేశ్వర్లు,సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ, ఎ.ఎన్.ఎం,ఆశ కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేయాలి



**పెనుమంట్ర, మేజర్ న్యూస్** :తల్లిపాలు ఆవశ్యకత గురించి అవగాహన కలిగించడంలో వైద్య ఆరోగ్య శాఖ, శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేయాలని మండలంలోని మార్టేరు, ఆలమూరు గ్రామాలపి.హెచ్.సిల వైద్య అధికారులు డాక్టర్ మల్లిక, డాక్టర్ అనిల్ కుమార్ అన్నారు.మంగళవారం ఈ రెండు పి.హెచ్.సి.ల్లో తల్లి పాల వారోత్సవాలు సందర్భంగా జరిగిన అవగాహనాకార్యక్రమాలలో వారు గర్భిణీలు, బాలింతలు, ఏ.ఎన్. ఎం, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలకు తల్లి పాలనుమించిన పోషకాలు బిడ్డకు ఎక్కడా దొరకవని, ఈ సంగతి అందరూ అందరికీ తెలిసేలా ప్రచారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెనుమంట్ర ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ అంగర కృష్ణకుమారి మాట్లాడుతూ అన్ని గ్రామాల్లోని అంగన్వాడీ కార్యకర్తలు,ఎ ఎన్ ఎం లు, ఆశలు భాద్యత గా గర్భవతుల, బాలింతల ఇండ్లకు వెళ్ళి వారికీ వ్యక్తి గత పరిశుభ్రత గురించి చెప్పాలని అన్నారు. ఈ కార్య క్రమాల్లో సెక్టార్బా సూపర్వైజర్ ఎస్. వెంకటలక్ష్మి, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఎన్నికలకు 24 నామినేషన్లు

**నర్సాపురం,మేజర్‌న్యూస్** :నరసాపురం బార్ అసోసియేషన్ ఎన్నికల్లో పోటీ చేయడానికి మొత్తం 24మంది నామినేషన్లు దాఖలు చేసారని ఎన్నికల అధికారి, సీనియర్ న్యాయవాది నల్లమిల్లి జోసెఫ్ తెలిపారు.ఈ నెల 13వ తేదీన జరగబోయే ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేయడానికి మంగళవారం తో గడువు ముగిసింది.అధ్యక్ష పదవికి గన్నాబత్తుల మత్స్య వల్లభరావు,బూసి విశ్వేశ్వర రావు నామినేషన్లు దాఖలు చేసారని జోసెఫ్ తెలిపారు. అలాగే ఉపాధ్యక్ష పదవికి యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్, వైదాని నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పదవికి విన్నా సూర్యప్రకాష రావు,గోడి సత్యనారాయణ, రొక్కాల గ్లాడ్ స్టన్ కుమార్, జాయింట్ సెక్రటరీ పదవికి సోడదాసి శ్రీధర్, నక్కా ఆనంద్ బాబు, లైబ్రరీ కార్యదర్శి పదవికి నారిన శ్రీనివాసరావు, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శి పదవికి సోడదాసి శ్రీధర్, రాయసం రాధారాణి, కోశాధికారి పదవికి పూరిళ్ళ శ్రీనివాస్, మహిళా ప్రతినిధి పదవికి గోపిరెడ్డి మణి, కార్యవర్గ సభ్యుల పదవులకు తంగెళ్ళ వెంకటేశ్వరరావు,దేవ రంజిత్ కుమార్,కొల్లా బత్తుల చంద్రశేఖర్,బోడపాటి నారాయణ స్వామి నాయుడు,ఓసూరి జ్యోతి మాంగల్య,కొప్పర్తి వెంకట సుబ్రమణ్యం, పులపర్తి హర్షవర్ధన్,గోరింకల వినోద్ కుమార్,కొల్లాటి ఆదినారాయణ, కంభాల స్వర్ణ తమ నామినేషన్లు దాఖలు చేసారని జోసెఫ్ తెలిపారు. నామినేషన్ల పరిశీలన బుధవారం జరుగుతుందని ఆయన వెల్లడించారు.

# జర్నలిస్టులందరికీ అక్రిడిడేషన్లు తక్షణమే మంజూరు చేయాలి



కైకలూరు,మేజర్ న్యూస్, అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడేషన్లు వెంటనే మంజూరు చేసి, ప్రమాద బీమా పాలసీని వెంటనే పునరుద్ధరించాలని ఏపీ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే), కైకలూరు నియోజకవర్గం ప్రెస్ క్లబ్ సభ్యులు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కోర్కెల దినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు ఏవి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం తాసిల్దార్ ఇబ్రహీంకి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ జర్నలిస్ట్‌లకు ఇస్తున్న అక్రిడిడేషన్ల మంజూరు విషయంలో ప్రభుత్వం వాయిదాలు వేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.

ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నప్పటి కీ నూతన అక్రిడిడేషన్‌లను మంజూరు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడేషన్ కమిటీలలో జర్నలిస్ట్ యూనియన్లకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా జాయింట్ సెక్రటరీ పెద్ది సురేష్, జిల్లా సామ్నా కార్యదర్శి కురెళ్ళ కిషోర్,జిల్లా కార్యవర్గ సభ్యులు భాష్యంబోయిన. శ్యామలరాజు, నరహరశెట్టి శ్యాంబాబు, సీనియర్ పాత్రికేయులు వాసే పౌల్ రాజు, మోరు సుబ్రహ్మణ్యం, మహ్మద్ ఇక్బాల్,జి దుర్గారావు,గున్నం రామకృష్ణ,మత్తె రాజేష్, బి.సీతారామయ్య,వాసు,అబ్రహం, కిశోర్, బి.శ్రీనివాసరావు, అనిల్ తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

# వాట్సప్ గవర్నెన్స్‌పై అవగాహన ర్యాలీ

**- డిప్యూటీ ఎంపీడీవో జి.సతీష్ సారధ్యం**




**కొయ్యలగూడెం రూరల్,మేజర్‌న్యూస్ :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వాట్సప్ గవర్నెన్స్ పై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా డిప్యూటీ ఎంపీడీవో జి.సతీష్ ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న ప్రతి సచివాలయం పరిధిలో పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొని వాట్సప్ గవర్నెన్స్ పై ప్రజలకు వివరిస్తూ అవగాహనా కోసం ర్యాలీ నిర్వహించామని అన్నారు. వాట్సప్ గవర్నర్స్ ద్వారా 'మనమిత్ర యాప్'తో సుమారు 530 సేవలు అందుతాయని, వివరించారు. ప్రజలు యాప్ ద్వారా కుల, ఆదాయ ధ్రువీకరణ, బర్త్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్, నివాస ధ్రువ పత్రము మొదలగు సర్టిఫికెట్లను మనమిత్ర యాప్ ద్వారా ఇంటి వద్దనుండి సేవలు పొందవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరంపూడి పంచాయతీ కార్యదర్శి సురేష్, గంగిరెడ్ల మేఘాలాదేవి, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ కిషోర్, తెలుగుదేశం పార్టీ నాయకులు బలుసు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లపై అఖిల పక్షం ఆగ్రహం



**కుక్కునూరు.మేజర్‌న్యూస్ :** స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని కోరుతూ కుక్కునూరు మండల కేంద్రంలో మంగళవారం అఖిలపక్షం నాయకులు భారీ నిరసన వ్యక్తం చేశారు. రామసిం గారం సెంటర్ నుంచి సబ్ స్టేషన్ వరకు ప్రదర్శనగా తరలివెళ్లి విద్యుత్ సబ్ స్టేషన్‌ను ముట్టడించారు. ఈ సందర్భం గా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ ఆదానీ స్మార్ట్ మీటర్లు అమర్చి ప్రజలపై పెనుభారం భారం మోపిందని పేర్కొన్నారు.మీటర్లను ప్రజలు వ్యతిరేకించాలని,బిగిస్తే పగలగొట్టాలని కోరారు.స్మార్ట్ మీటర్ల విధానాన్ని తక్షణమే నిలిపివేసి,ట్రూ అప్ చార్జీలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ కుక్కునూరు మండల సమితి కార్యదర్శి కొన్నె. లక్ష్మయ్య,సహాయ కార్యదర్శి కురాకుల. బాబూరావు,మండల కార్యవర్గ సభ్యులు సోడే.నాగేష్, ఎకో. సోమరాజు,పూరెం. వెంకటేష్, సీపీఐ (ఎంయల్) ప్రజపంథా ఏలూరు జిల్లా నాయకులు ఎస్కే. గౌస్, బాసిన. సత్యనారాయణ,కల్లయ్య,సీపీఎం జిల్లా నాయకులు మోడియం. నాగమణి, మండల నాయకులు యర్నం. సాయికిరణ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గజ్జి. రాజులు, వడ్డే. రఘు, వరసా. నాగేశ్వరరావు,కంటిపల్లి. లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్‌కు వినతి




**పెంటపాడు, మేజర్ న్యూస్:** జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా పెంటపాడు మండల రెవెన్యూ కార్యాలయం వద్ద మంగళవారం జర్నలిస్టులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ పి రాజేశ్వరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి గజపతి వరప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు బాసంశెట్టి బాల బాలాజీ, సీనియర్ జర్నలిస్టులు షేక్ ఖాదర్ మోహుయుద్దీన్, అలమండ వెంకట నరసింహారావు, మార్లమూడి ఏసుదాసు, ఐతం ప్రసాద్ పాల్గొన్నారు.

## వాట్సప్ గవర్నెన్స్ పై అవగాహన ర్యాలీలు



**కుకునూర్.మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ విధానంపై ప్రజల్లో అవగాహన కోసం 15 గ్రామ పంచాయతీల్లో ర్యాలీలు నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో నరసింహారావు తెలియజేశారు దేశంలో ఎక్కడా లేనివిధంగా మొదటిసారి ప్రజల చేతిలో ప్రభుత్వం ఉండే విధంగా వాట్సప్ గవర్నెన్స్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఈ వాట్సప్ గవర్నెస్ లో సుమారు 530 పైన సేవలను ప్రజలు పొందవచ్చని అందులో ఉదాహరణకు కుల ధ్రువీకరణ పత్రం ఆదాయ ద్రవ పత్రం బర్త్ సర్టిఫికెట్ డెత్ సర్టిఫికెట్ లోకలేరియా సర్టిఫికెట్ ఇలా మొదలైన సర్టిఫికెట్లు అన్నీ కూడా ప్రజలు ఇంటి వద్దనే ఉండి మనమిత్ర యాప్ ద్వారా పొందవచ్చని అందుకు ప్రజలందరూ ఈ విధానంపై పూర్తిగా అవగాహన తెలుసుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు మొలిశెట్టి యుగంధర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ మయూరి ఎంఆర్సి రమేష్ పంచాయతీ కార్యదర్శులు ధర్మ గోవిందు అజయ్ కిరణ్ రమేష్ శ్రీరామచంద్రమూర్తి నాగ దుర్గ వివిధ శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వ మోసపూరిత హామీలు నెరవేర్చాలి

**యలమంచిలి మండల వైసిపి అధ్యక్షులు స్టాలిన్ బాబు**



**యలమంచిలి, మేజర్‌న్యూస్:** ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీల లన్నిటిని కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని వైఎస్ఆర్సిపి యలమంచిలి మండల అధ్యక్షులు ఉచ్చుల స్టాలిన్ బాబు అన్నారు. వైఎస్ఆర్సిపి సంస్థాగతంగా పార్టీ బలోపేతం కోసం మండలంలోని కంచి స్తంభం పాలెంలో సోమవారంగ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు స్టాలినన్ మాట్లాడుతూ కేవలం మోసపూరిత వాగ్దానాలతోనే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిందన్నారు. అనంతరం మండల స్థాయి,గ్రామ కమిటీలను గురించి చర్చించారు. ఈకార్యక్రమంలోఇనుకొండ ధనలక్ష్మి రవికుమార్, నాయకులు ఓదూరి భాస్కరరావు గుడాల సురేష్,బోనం బులి వెంకన్న ఎంపీటీసీ కడలి వెంకట సుబ్బలక్ష్మి , ఏడుకొండలు, యాతం వెంకటేశ్వరరావు కానూరి ప్రభాకర్ చిలకపాటి గణపతి,ఓలేటి రామదాసు, పితాని వీరన్న, దొమ్మిటి శ్రీను, బొక్క వెంకటేశ్వరరావు వెరీ బండి రాఘవులు, కళ్యాణం గంగాధర్ రావు, వీరా ఉమాశంకర్ పోలుకొండ వెంకట్, సిర్రా నాగరాజు, గుబ్బల సత్యనారాయణ వాసు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

**ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** ఇందిరమ్మ గృహాలు, టిడ్కో కాలనీలలో మౌలిక వసతులు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక టిడ్ కో గృహసముదాయంలో ప్రత్యేక రేషన్ షాపును మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ వాసుల సౌకర్యం కోసం ఈ రేషన్ షాపును ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కాలనీలో మంచినీరు, శానిటేషన్,డ్రైనేజీ నిర్మాణం తదితర సౌకర్యాలను కల్పిస్తామని అన్నారు. ఈ రేషన్ షాప్ ఏర్పాటు చేయడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాహ శీల్దార్ సునీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దార్ అన్నపూర్ణ, జనసేన నాయకులు పాలూరి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకుడు వాడపల్లి సుబ్బరాజు, పట్టణ జనసేన అధ్యక్షుడు వర్తనపల్లి కాశి, ఎన్ వి సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమం



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్:**రైతులు వ్యవసాయ పంటలలో ఉపయోగించే రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి జీవన ఎరువులను ప్రోత్సహించాలని కోట రామచంద్రపురం వ్యవసాయ సంచాలకులు పీ.జీ .బుజ్జిబాబు తెలిపారు. కోయిలగూడెం మండలం అచ్చుతాపురం, పొంగుటూరు, గ్రామాలలో రైతులతో పొలం పిలుస్తుంది కార్యక్రమాలను నిర్వహించి పంటలను సందర్శించారు. ఈ సందర్భంగా బుజ్జిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతకు అన్ని విధాలుగా తోడు ఉంటుందని అన్నారు. రైతులు పంటలకు నానో యూరియా, నానో డిఏపి ,వంటి జీవ ఎరుగలను పంటలకు ఉపయోగించడం వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయాన్ని ఆర్థించవచ్చని చెప్పారు. ఈ కేవైసీ రైతులు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతకు చేయూత గ ఇస్తున్నటువంటి అన్నదాత సుఖీభవ నగదు అకౌంట్లో పడని రైతులు దగ్గరలో ఉన్న రైతు సేవ కేంద్రాల వద్ద గ్రీవెన్స్‌లో నమోదు చేయించాలన్నారు. కార్యక్రమంలో ఏవో పోసారావు అచ్యుతాపురం గ్రామ సర్పంచ్ మద్దిపాటి నాగమణి,పాల్గొన్నారు

## స్మార్ట్ మీటర్ల బిగింపు విరమించాలని ధర్నా



**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** ప్రజలపై పెను భారం మోపుతున్న విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు విరమించుకోవాలని అఖిల పక్షం ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట మంగళ వారం ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా అఖిల పక్షం నాయకులు మాట్లాడుతూ అధాని సంస్థతో చేతులు కలిపిన గత ప్రభుత్వం మోడీ ప్రభుత్వ ఆదేశాల మేరకు భారీ కుంభకోణానికి తెరలేపారని ఆరోపించారు.విద్యుత్ భారం తగ్గించి స్మార్ట్ మీటర్లను పగలగొడతాం అని ఎన్నికల్లో హామి ఇచ్చిన కూటమి ప్రభుత్వం నమ్మకద్రోహం చేస్తోందన్నారు.సర్దుబాటు చార్జీల పేరుతో 15,485 కోట్ల రూపాయలను సంవత్సర కాలంలో దోచుకున్నారని ఆరోపించారు.మీటర్ల బిగింపు ఖర్చు 17 వేల వరకు వినియోగదారులపై మోపి,దశల వారీగా 10 రేట్ల అధిక విద్యుత్ బిల్లులు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ట్రూ అఫ్ చార్చీలు తగ్గించి,చిన్న షాపులు, సంస్థలు,గృహాలకు స్మార్ట్ మీటర్ల బిగింపు విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం,సిపిఐ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీల నాయకులు కొల్లూరి సత్యనారాయణ ,సమ్మయ్య, మునీర్, బాడిస రాము, సిరికొండ రామారావు, మడివి దుర్గారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 10,11 తేదీల్లో భీమవరంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు

## – బ్రోచర్ ఆవిష్కరించిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ



**భీమవరం,మేజర్ న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు ఆగస్టు 10, 11 తేదీలలో భీమవరం నగరంలో జరగనున్నాయి. ఈ సమావేశాలకు సంబంధించిన గోడ పత్రికలను కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ విడుదల చేశారు. ఈ సమావేశాల్లో రాష్ట్రం నలుమూలల నుండి 250 మందికి పైగా విద్యార్థి నాయకులు పాల్గొననున్నారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ సమస్య, నూతన రోడ్ల నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు వంటి రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై కూడా చర్చించి, ఒక తీర్మానాన్ని రూపొందిస్తారు. ఈ తీర్మానాలను రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రికి అందజేయనున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ హాజరవుతారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు సంబంధించిన గోడ పత్రిక విడుదల కార్యక్రమంలో ఏబీవీపీ ప్రాంత సంఘటన కార్యదర్శి ఎన్ సుమన్ , నరసాపురం ఆర్టీవో దూస రాజు,ఆర్ఎస్ఎస్ మహేష్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కలిదిండి వినోద్ వర్మ,ఏబీవీపీ జిల్లా ప్రముఖ జ్వాల శ్రీనివాస్,బిజెపి నర్సాపురం పార్లమెంట్ కన్వీనర్ పేరిచర్ల సుభాష్ రాజు, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ వెంకట్ ,పట్టణ కార్యదర్శి రాట్నాల జగదీష్, సాయి కృష్ణ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని కోరుతూ ర్యాలీ




**ఇరగవరం మేజర్ న్యూస్ :** విద్యుత్ స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని కోరుతూ ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజా సంఘ ఐక్య వేదిక నాయకులు కామన మునిస్వామి మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు ప్రస్తుత ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ మీటర్ల విధానాన్ని వెంటనే విరామించుకోవాలని డిమాండ్ చేసారు. ఈ మేరకు ఇరగవరం మండలం తహిసీల్దార్‌కి వినతి పత్రం సమర్పించారు.కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకించిందన్నారు. వైఎస్ఆర్సిపి అధికారంలో ఉన్నప్పుడు 9సార్లు కరెంట్ చార్జీలు పెంచి ప్రజలపై 32వేల కోట్లు భారం మోపారన్నారు. స్మార్ట్ మీటర్లు అవసరం లేకపోయినా పక్షపాతంతో సొంతం గుత్తేదారులను పెంచడానికి అవినీతి మార్గంలో ఈ విధానాన్ని తీసుకువచ్చారన్నారు. ఒక్కో మీటర్లు 17వేల నుండి 25వేల రూపాయలు ఖరీదుకి కొనుగోలు చేసి ఆ భారం ప్రజలపై వేయడం అన్యాయమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజావేదిక సంఘ నాయకులు ఇల్లిందలపర్తి సత్యనారాయణ,జుత్తిగ రామాంజనేయులు, పిల్లి కోటేశ్వరావు, దంపనబోయిన కనికేశ్వరావు,గుత్తుల శివయ్య,గుబ్బల, కడలి ఏడుకొండలు, దిద్ది గంగయ్య, పాలా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపాడు సొసైటీ అధ్యక్షుడు బాబురావుకి అభినందనలు



**ఇరగవరం మేజర్ న్యూస్ :** ఇరగవరం మండలంలోని కొత్తపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన చైర్ పర్సన్ గా ప్రమాణస్వీకారం చేసిన కారెం బాబురావు ని తణుకు లాయర్స్ అసోసియేషన్ నాయకులు ఘనంగా సన్మానించారు. సొసైటీ లు రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రధాన మార్గాలన్నారు. అటువంటి పదవులు అధిష్టించిన బాబు రావు అన్నదాతలను అభివృద్ధి మార్గంలో నడిపించాలని కోరారు. కార్యక్రమంలో నూతన సొసైటీ అధ్యక్షులు బాబురావు మాట్లాడుతూ నన్ను నమ్మి ఉన్నత భాధ్యతలు నాకు అప్పగించిన తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఇంతటి ఆధారభిమానాలు అందించిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేసారు. గత ప్రభుత్వంలో జరిగిన పనులు రైతుల సంక్షేమం పై అవకతవకలు ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అందరికి అందుబాటులో ఉంటూ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు కుంటానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో లాయర్స్ అసోసియేషన్ నాయకులు,కూటమిపాల్గొన్నారు.

# 24 మంది లబ్ధిదారులకు రూ.15 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్

## – అందించిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం,మేజర్ న్యూస్ :** సీఎం సహాయ నిధి వైద్య పరంగా ఎంతో ఉపయోగపడుతుందని, ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భీమవరం నియోజకవర్గంలోని 24 మంది లబ్ధిదారులకు రూ 15,68,313 చెక్కులను ఎమ్మెల్యే అంజిబాబు వారికి అందించారు ఆపదలో ఉన్న వారికి పేదవారికి అభయ హస్తం సీఎం సహాయ నిధి అని, పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగానే సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామని అన్నారు. 15 నెలలకు గాను భీమవరం నియోజకవర్గంలో 13 విడతలుగా 247 మందికి రూ 2,24,76,218 లను అందించామని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

# ప్రజల చేతిలో ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ర్యాలీ




**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం 17వ వార్డులో ప్రజల చేతిలో ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గుండ్రాల శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ ఈ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలు తమ స్మార్ట్ ఫోన్ నుండి ఫిర్యాదులు, ఎటువంటి ప్రభుత్వ సర్టిఫికెట్లు అయిన ప్రభుత్వ సేవలు అన్నిటిని ఇంటి వద్ద నుండే చేసి పొందే విధంగా దేశంలో మొదటి సారిగా మన ముఖ్య మంత్రి నారాచంద్రబాబునాయుడు కార్యాచరణచేశారని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని ఈ వాట్సాప్ గవర్నెన్స్‌ను మొదలుపెట్టారు. అందరూ నంబర్ సేవ్ చేసుకుని వాట్సాప్‌లో హాయ్ అని పెడితే ప్రభుత్వ సేవలు వస్తాయి అని అన్నారు.ఈ సందర్భంగా వార్డులో ఉన్నటువంటి ప్రజలకు అవగాహన కల్పించడం కొరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు సచివాలయ సిబ్బందితో పాటు మెప్మా సిబ్బంది, ఆర్ పిలు, గొర్రెల శ్రీధర్ యువసేన, ప్రజలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి : ఆర్డీవోకు వినతి






**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు ఆర్డీవో కార్యాలయం వద్ద పాత్రికేయులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. పాత్రికేయుల ప్రధాన సమస్యలలో అక్రెడిటేషన్ వెంటనే పునరుద్ధరించాలని, ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలని,అర్హులైన వారికి హెల్త్ కార్డు అందించాలని,అ క్రెడిటేషన్ నియమావళి సరళతరం చేయాలని నాయకులు ఆర్డీవోకి వినతిపత్రం అందజేశారు.

పాత అక్రెడిటేషన్ మూడుసార్లు పొడిగిస్తూ వచ్చారు. వెంటనే నూతన అక్రెడిటేషన్ ల పునరుద్ధరణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. అక్రెడిటేషన్ కమిటీలలో యూనియన్లకు ప్రాతినిధ్యం ఇవ్వాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న కూటమి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని, విశ్రాంత పాత్రికేయులకు ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్నట్లుగా పింఛన్ పథకాన్ని ప్రారంభించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తమ్మిశెట్టి రంగు సురేష్,కార్యదర్శి బుజ్జిబాబు,రాష్ట్ర నాయకులు సోమ సుందర్, మురళీకృష్ణ, ప్రసాదు పలువురు నాయకులు, రెంటల్ ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన పాత్రికేయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివి



**బుట్టాయిగూడెం, మేజర్ న్యూస్:** జర్నలిస్టుల సేవలు వెలకట్టలేని వని ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి జక్కుల దాసు, ప్రెస్ క్లబ్ మండల గౌరవ అధ్యక్షులు క్రాంతి కుమార్,మండల ఉపాధ్య క్షులు మర్రి రమేష్,సీనియర్ పాత్రికేయులు కోడూరి ఆనంద రావులు అన్నారు.జర్నలిస్టు దే,జర్నలిస్టు డిమాండ్స్ దే ని పురస్కరించుకొని ఏపీయూడబ్ల్యూజే ఇచ్చిన పిలుపుమేరకు స్థానిక తహసిల్దార్ చలపతిరావుకి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంగళవారం అందజేశారు. జర్నలిస్టులకు ఇళ్ళు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని,అక్రిడేషన్ కార్డుల గడువు తేదీని పొడిగించవద్దని, జర్నలిస్టులకు భద్రత కల్పించాలని వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు మధ్యాహ్నపు శ్రీనివాసరావు, దండబ త్తుల పణి కుమార్,పాముల మురళీకృష్ణ, శీలం కృష్ణమోహన్, గంజి మధు తదితరులు ఉన్నారు.

# స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజా దోపిడీని అరికట్టాలి

### వామపక్ష ప్రజా సంఘాలు డిమాండ్



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** ఆదాని విద్యుత్ స్మార్ట్ మీటర్లను ప్రజలందరూ వ్యతిరేకించాలని ప్రజాసంఘాల ప్రజా వేదిక ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. మంగళవారం జీలుగుమిల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు వామపక్ష ప్రజా సంఘాలు ప్రతినిధులు ర్యాలీ చేసి విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి మెమొరాండం అందించారు. ఈ ధర్నాని ఉద్దేశించి ప్రజాసంఘాల ప్రజా వేదిక నాయకులు ఈబి చర్ల భూషణం, కారం దారయ్య, తెల్లం దుర్గారావు లు, కట్టం ముత్యాలరావు మాట్లాడుతూ

నాడు ప్రతిపక్షం నేడు కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు పగలకొట్టండని ప్రస్తుత మంత్రి కూటమినేత లోకేష్ గతంలో పిలుపునిచ్చారని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో కూటమి ప్రభుత్వం మాట తప్పిందని నమ్మకద్రోహం చేసిందని ఆరోపించారు. సంవత్సర కాలంలో కరెంట్ బిల్లులు పెరిగిపోయి జనం గగ్గోలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చార్జీలు పెంచడం లేదంటూ ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేస్తుందని ఏ వస్తువుకి సర్వీసు లేనివిధంగా వాడుకున్న ఐదేళ్ల తర్వాత కూడా ఇప్పుడు నోటు వచ్చిందని పేరుతో ట్రూ ఆఫ్ సర్దుబాటు చార్జీలు జనం నుండి వసూలు చేసే విధానాన్ని సంస్కరణల పేరుతో టిడిపి ప్రభుత్వం గతంలో ప్రవేశపెట్టిందని దుయ్యబట్టారు. ఈ అక్రమ ఒప్పందాలు అవినీతి చర్యలతో ఖర్చులు పెంచి ప్రజల నుండి సర్దుబాటు చార్జీలు వసూలు చేయడం అన్యాయమని అన్నారు. ప్రజలు వాడుకున్న కరెంటుకు మళ్ళీ అదనంగా 3 వేల కోట్ల ట్రూ ఆఫ్ చార్జీలు గత 36 నెలల నుండి వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇక గంటకి రీడింగ్ తీసే విధంగా పగలు కంటే రాత్రి వాడే కరెంటుకు అధిక బిల్లులు వేసే విధంగా వేసవికాలంలో ఎక్కువ రేట్లు పెంచే విధంగా వైర్లెస్ టెక్నాలజీ ద్వారా ఆధాని కార్యాలయంలో ఉండి మన మీటర్ను ఆపరేట్ చేసే విధంగా చర్యలు ఉంటున్నాయని వివరించారు. ఇప్పటికే ప్రధాన నగరాలలో మెజారిటీగా స్మార్ట్ మీటర్లను విద్యుత్ సంస్థల వారు బలవంతంగా బిగిస్తున్నారని కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం కేంద్ర విద్యుత్ చట్టాన్ని సవరణలు చేయకముందే ఆమోదం కాకముందే అమలు ప్రారంభించిందని తెలిపారు. ఆదాని స్మార్ట్ మీటర్లు పెట్టిన మీటర్లు తొలగించాలని ట్రూ ఆఫ్ ఇంధన సర్దుబాటు చార్జీల విధానాన్ని పూర్తిగా తొలగించాలని అదనపు భారాలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఈ స్మార్ట్ మీటర్లను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కట్టం నాగేశ్వరరావు, ఎడ్లపల్లి నాగేశ్వరరావు, కరక నాగన్న, డోల నరసారావు, కొప్పుల నాగరాజు, కారం బుజ్జి, వీరంకి దుర్గారావు, చిట్టి బొమ్మ కొండలరావు, సిరి బత్తుల సీతారామయ్య, నెల్లూరి అప్పారావు, ఒకే రవికుమార్ సోదం సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి

### చెల్లింపులేని హెల్త్ కార్డులు, అక్రిడేషన్లు, ఇంటి స్థలాలు, సంక్షేమం అందించండి



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** వర్కింగ్ జర్నలిస్టులందరికీ చెల్లింపులేని హెల్త్ కార్డులు నూతన అక్రిడేషన్లు ఇంటి స్థలాలు మంజూరు సంక్షేమ పథకాలను అందించాలని వర్కింగ్ జర్నలిస్టులు డిమాండ్ చేశారు. మంగళవారం ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులు జీలుగుమిల్లిలోని తహసిల్దార్ ఉదయ్ కుమార్ కు మెమొరాండం అందించారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజే జిల్లా నాయకులు కోలా రాము మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రభుత్వం సంక్షేమ అందించాలని కోరారు. ఏజెన్సీలో ఉన్న జర్నలిస్టుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని వారికి ప్రత్యేక ప్రాతిపదికన గుర్తించి ఇంటి స్థలం, చెల్లింపులు లేని కుటుంబ మొత్తానికి హెల్త్ ఇన్సూరెన్స్ చేయాలని కోరారు. అలాగే కేజీ నుండి ఉన్నత విద్య వరకు వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలందరికీ కార్పొరేట్ పాఠశాలలో కళాశాలలో ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మద్దిశెట్టి ఏసుబాబు, పాముల వరప్రసాద్, బొంతు రామకృష్ణ, బొంతు వెంకట రామారావు, బొలగాని సత్యనారాయణ, క్రొవిడి ప్రసాద్, బొంతు రాంబాబు, చేపల లక్ష్మణ్, లక్ష్మయ్య, సోదెం పోసి బాబు, నక్క రవి, దారా మనోజ్, కడిమి సాయి, బట్టు సందీప్, రామ్ పాల్గొన్నారు.

## శానిటరీ అధికారులతో కమిషనర్ సమావేశం



**నరసాపురం,మేజర్న్యూస్ :** మున్సిపల్ కమీషనర్ యం అంజయ్య మొదటి, రెండోవ డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్, శానిటరీ మేస్త్రి లతో శానిటరీ సెక్రటరీ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసాపురం "క్లీన్ పట్టణం"గా రూపొందించే విధంగా ప్రతి పౌరుడు శానిటేషన్ సిబ్బందికి తమ వంతు సహకారాన్ని అందివ్వాలని కోరారు. రోడ్డుపైన, డ్రైన్ లో చెత్త వేయకుండా డస్ట్ బీన్స్ లో తడి,పొడి, ప్రమాదకర వ్యర్ధాలను విడివిడిగా అందివ్వాలని తెలిపారు. శానిటేషన్ సిబ్బంది అందరూ అంకిత భావంతో పనిచేయాలని అందులో భాగంగా ప్రతి ఇంటి నందు తప్పనిసరిగా 3 బిన్ సిస్టం తడి చెత్త పొడి చెత్త, ప్రమాదకర చెత్త వేరువేరుగా సేకరించు అంశంపై ప్రజలలో చైతన్యం తీసుకొని రావాలని తెలిపారు. ప్రజలందరికీ 3 బిన్ సిస్టం పై అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం పలు వార్డులలో ప్రజా సమస్యలు తెలుసుకున్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై ఆర్డీవోకి వినతిపత్రం



**నరసాపురం,మేజర్న్యూస్:** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ ఏపీయూడబ్ల్యూజే పిలుపు మేరకు నరసాపురం నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీఓ దాసిరాజుకు వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు టీ ఇజ్రాయెల్, కార్యదర్శి నాయుడు మారుతీ రావులు మాట్లాడుతూ అర్హులందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకటేశ్వరరావు, కుమార్, రాంబాబు, సాక్షి రంగారావు, సూర్యనారాయణ, మద్దాల మురళీధర్ రావు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వాట్సప్ గవర్నెన్స్‌పై ప్రజలకు తెలియజేయండి



**కొయ్యలగూడెం గూడెం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రజలందరూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి వాట్సప్ గవర్నెన్స్ పై అవగాహన పెంచుకోవాలని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పారేపల్లి నరేష్ అన్నారు. కోయిలగూడెం మండలం వేదాంతపురం గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కలిసి స్థానిక సచివాలయం కార్యాలయం, అంగన్వాడీ కేంద్రాలను, రేషన్ షాపులను, సందర్శించి వాట్సప్ గవర్నెన్స్ ప్రాముఖ్యత వివరించారు. మన మిత్ర యాప్ ద్వారా లభించే ప్రయోజనాలను కార్యాలయ సిబ్బంది ప్రజలకు తెలియజేయాలని కోరారు. గ్రామంలో ప్రజలతో మమేకమై వారు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుబ్బారాయుడు, నాని,శ్రీను, పలువురు పాల్గొన్నారు

# ఎంగెల్స్‌కు ఘన నివాళులు



**ఏలూరు,మేజర్న్యూస్ :** ప్రపంచ గతిని మార్చిన సిద్ధాంతమైన మార్క్సిజాన్ని రూపొందించడంలో మహోపాధ్యాయుడు కారల్ మార్క్స్‌కు మిత్రుడుగా, చేదోడు వాదోడుగా జీవించిన ఎంగెల్స్ 130వ వర్ధంతి సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ ఘనంగా నివాళులు అర్పించింది. మంగళవారం స్థానిక పవర్ పేటలో గల సిపిఎం జిల్లా కార్యాలయంలో ఎంగెల్స్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నగర కార్యదర్శి పి.రవికుమార్ అధ్యక్షత వహించారు. ముందుగా ఎంగెల్స్ చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.ఎన్.వి.డి. ప్రసాద్, కె.శ్రీనివాసులు పూలమాల వేయగా మిగిలిన కార్యకర్తలు పూలతో ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏ రవి మాట్లాడుతూ 1820 నవంబర్ 28న ఇప్పటి జర్మన్ లోని బర్మాన్ నగరంలో కామ్రేడ్ ఎంగెల్స్ జన్మించారని, 1895 ఆగస్టు 5న లండన్ లో మృతి చెందారని తెలిపారు. ఒక పెట్టుబడిదారి కుటుంబంలో పుట్టిన ఎంగెల్స్ ఆ పెట్టుబడిదారీ వర్గ పెత్తనం సమాజానికి ఎంత కీడు చేస్తుందో అర్థం చేసుకొని ఆ వ్యవస్థ మార్పు కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నతుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కె .లెనిన్, ఎం ఇస్సాక్, రామాంజనేయులు,కోటేశ్వరరావు, ఎం సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక



**ద్వారకా తిరుమల,మేజర్న్యూస్:** ఈనెల తొమ్మిదో తేదీ నుండి 11వ తేదీ వరకు రాష్ట్రస్థాయిలో బాపట్ల జిల్లాలో జరిగే అథ్లెటిక్స్ పోటీలకు గుణ్ణంపల్లి హైస్కూల్ నుండి ఈ దిగువ పేర్కొన్న విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి వరప్రకాశం గారు తెలిపారు. 1.టి రోషిణి హై జంప్ ప్రథమ స్థానం 2.కె.రమ్యకృష్ణ 600మీటర్లు ప్రథమ స్థానం 3.కె.ఐశ్వర్య లాంగ్ జంప్ ప్రథమ స్థానం రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను పాఠశాల సిబ్బంది మరియు గ్రామ సర్పంచ్ టి. సుజాత, ఎస్ఎంసి చైర్మన్ గోకర్ణేశ్వరరావు, గ్రామ పెద్దలు, విద్యార్థులను అభినందించారు.

# స్మార్ట్ మీటర్లకు నిరసనగా సబ్ స్టేషన్ ఎదుట సిపిఐ ధర్నా




**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ప్రజలపై విద్యుత్ భారాలు స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకిస్తూ భారత్ కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి గోలిమే బాల యేసు స్థానిక సబ్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం బాల యేసు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా పెంచిన విద్యుత్ చార్జీలలో తక్షణం తగ్గించాలని స్మార్ట్ మీటర్లు బిగించవద్దని అన్నారు.ఆనాడు చంద్రబాబు నాయుడు ఇక నుండి ఈ బాధలు ఉండదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చార్జీలు పెంచబోమని తగ్గిస్తామని ఎన్నికల ప్రణాళికల హామీలు ఇచ్చి నేడు హామీని విస్మరించడం దారుణమన్నారు.ఆనాడు యువగలం పాదయాత్రలో లోకేష్ స్మార్ట్ మీటర్లు పగలగొట్టండని అన్నారు.నేడు అదే స్మార్ట్ మీటర్లు ఇంటింటికి బిగిస్తున్నారని లోకేష్ ప్రజలు నమ్మకద్రోహం చేశారని బాల యేసు విమర్శించారు.స్మార్ట్ మీటర్లు పేరుతో ప్రజల ను దోచుకోవడానికి పాలకులు కోరుకుంటున్నారని, అదాని కంపెనీ రాష్ట్రంలో రెండు కోట్ల మంది వినియోగదారులకు పాత మీటర్లు తొలగించి కొత్త స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని, దీనివల్ల రాష్ట్ర ప్రజల నెత్తి మీద 14 వేల ఎనిమిది వందల కోట్ల రూపాయలు అదనపు భారం మోపడానికి చూస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం గ్రామ కార్యదర్శి యడ్లపల్లి రమేష్, పెండ్లి భూషణం, జాలాది సత్యవతి, దుద్దే రాణి, సుబ్బారావు,నల్లటి గంగరాజు, కొప్పుల రామకృష్ణ, గొల్లగూడెం ప్రసాద్,కొత్తపల్లి నాగరాజు,ఏపూరి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అద్దంపట్టేలా కూటమి ప్రభుత్వ పాలన



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రజల ఆకాంక్షలకు అద్దంపట్టేలా జనరంజక పాలనకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజాసమస్యల పరిష్కార యజ్ఞం నిరాటంకంగా కొనసాగుతోంది. గడిచిన ఏడాదికాలంలో అనేక ప్రజాసమస్యలకు శాశ్వత పరిష్కారమార్గాలు చూపుతూ వచ్చారు ఎమ్మెల్యే బడేటి చంటి ఇదేక్రమంలో మంగళవారం సైతం తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బడేటి చంటి ప్రజలకు అందుబాటులో ఉన్నారు. తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే చంటి, నేనున్నానంటూ వారికి భరోసా కల్పించారు. అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి



**తణుకు,మేజర్ న్యూస్:** తణుకు మండలం కొమరవరం గ్రామంలో లక్ష్మీ గణేష్ నగర్ లో విద్యుత్ షాక్ తగిలి యువకుడు మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఉండ్రాజవరం మండలం చివటం గ్రామానికి చెందిన పిప్పిరిశెట్టి మణికంఠ (24) లక్ష్మీ గణేష్ నగర్‌లో ఒక ఇంట్లో విద్యుత్ లైన్లుపనిచేస్తున్న సమయంలో తెగిపడి ఉన్న విద్యుత్ వైరు గమనించకపోవడంతో విద్యుత్ షాక్ తగిలింది. దీంతో గాయాలపాలైన మణికంఠను తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో ప్రైవేట్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. తణుకు పట్టణానికి చెందిన వాస్కూరి వెంకట సుబ్బారావు బిల్డర్ కాగా ప్లంబింగ్, ఎలక్ట్రిషన్ వర్క్ చేయడానికి కోలా ప్రసాద్ అనే వ్యక్తికి సబ్ కాంట్రాక్ట్ ఇచ్చారు.తణుకు రూరల్ ఎస్సై చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మార్కులు తక్కువ వచ్చాయనే కారణంతో యువకుడు ఆత్మహత్య

**చింతలపూడి,మేజర్ న్యూస్ :** పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చింతలపూడి మండలం తిమ్మిరెడ్డి పాలెం గ్రామంలో చోటుచేసుకుంది. ఈనెల 1వ తేదీన చింతలపూడి మండలం తిమ్మిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఏ ప్రేమ్ సాయి (18) ఏళ్ల యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు వెంటనే అతను చికిత్స నిమిత్తం చింతలపూడి ఆసుపత్రికి తరలించి,అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతను చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం రాత్రి మృతి చెందాడు. పాలిటెక్నిక్ చదువుతున్న అతను చదువులో మార్కులు తక్కువ రావడంతో ఇలా ఆత్మహత్య పాటుపడినట్లు ప్రాథమిక సమాచారం.

# 7న జాతీయ చేనేత దినోత్సవం

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఈ నెల 7వ తేదీన జాతీయ చేనేత దినోత్సవాన్ని స్థానిక పత్తే బాధ మెరక వారి వీధి సెంటర్లో నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పిచ్చుక ఆదిశేషు నీడొక ప్రకటనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు చేనేత కార్మిక ఉద్యమ శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు ఆ రోజు ఉదయం 9 గంటలకు జరిగే పతాకావిష్కరణ కార్యక్రమంలో చేనేత కార్మికులు చేనేత కార్మిక ఉద్యమ శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా చేనేత కార్మికులకు ఎగ్ చేశారు.

## జలవనరుల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ దృష్టికి ఉద్యోగుల సమస్యలు



**అవరావతి/ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర సెక్రటేరియట్‌లో జలవనరుల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జి.సాయి ప్రసాద్‌ని కలిసి ఇరిగేషన్ ఎన్‌జిఓస్‌కి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించి, జెఏసి తరపున అర్జీలు ఇచ్చిన రాష్ట్ర జెఏసి చైర్మన్ రాష్ట్ర ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్ ,ప్రధాన కార్యదర్శి డి.వి రమణ,రాష్ట్ర ఇరిగేషన్ ఎన్‌జిఓస్ అసోసియేషన్ అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆర్‌సిహెచ్ కృష్ణా రెడ్డి,రాష్ట్ర జె ఏ సి అసిస్టెంట్ సెక్రెటరీ జనరల్ ఆర్ ఎస్ హరనాథ్,ఇరిగేషన్ ఎన్‌జిఓస్ అసోసియేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.సరస్వతి, ఇరిగేషన్ ఉద్యోగులు కె.నరసింహారావు,కె.నారాయణ రెడ్డి,సిహెచ్.శిరీష,వి. తులసి, ఐ.అలేఖ్య,ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు కొత్త అక్రిడెషన్‌లు ఇవ్వాలి : ఎపియూడబ్ల్యూజె



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జర్నలిస్టుల డిమాండ్స్ దేని పురస్కరించుకొని అనేకసార్లు పొడిగిస్తూ వస్తున్న మీడియా అక్రిడిటేషన్‌లను ఇక పొడిగించవద్దని,వెంటనే కొత్త అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిని తెలియజేస్తూ ఎపియూడబ్ల్యూజె కోరింది. జిల్లా శాఖ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వీకి వినతి పత్రాన్ని అందించారు.

## కొప్పర్రు గ్రామాన్ని సందర్శించిన భారత్ అభయాన్ సమన్వయ కర్త




**నరసాపురం, మేజర్‌న్యూస్:** ఉన్నత భారత అభయాన్ ప్రాజెక్ట్ లో భాగంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉన్నత భారత అభయాన్ ప్రాంతీయ సమన్వయకర్త మంగళవారంశ్రీ వై యన్ బి యిడి కళాశాలను సందర్శించి అనంతరం ఉన్నత భారత్ అభయాన్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఎన్నికైన కొప్పర్రు గ్రామాన్ని సందర్శించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక ఉన్నత భారత అభయాన్ సమన్వయకర్త శ్రీ వైయన్ బి యిడి కళాశాల ప్రిన్సిపాల్ డా పిట్టా శాంతి అధ్యక్షతన అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయుకుడు పోలిశెట్టి శ్రీనివాస్ ,శ్రీ వై యన్ బి యిడి కశాళాల వైస్ ప్రిన్సిపాల్ ముత్యాల కళ్యాణ్ ,సి హెచ్ రుద్రమదేవి,జి రాధ,సి హెచ్ వరలక్ష్మి ,ప్రసాద్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నేత సుభాష్ రాజు పుట్టినరోజు వేడుకల్లో కేంద్ర మంత్రి వర్మ



**భీమవరం,మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ (బిజెపి) నరసాపురం పార్లమెంట్ కన్వీనర్ పేరిచర్ల సుభాష్ రాజు పుట్టినరోజు వేడుకలు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ రాజుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ నివాసం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పుట్టినరోజు కేకును సుభాష్ రాజు చేత కట్ చేయించారు. అనంతరం సుభాష్ రాజుకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, ఇతర బిజెపి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీనివాస రాజు మాట్లాడుతూ పేరిచర్ల సుభాష్ రాజు పార్టీ కోసం ఎంతో అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు.బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి మాట్లాడుతూ సుభాష్ రాజు సేవలు పార్టీకి ఎంతో విలువైనవని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కలిదిండి వినోద్ వర్మ,జిల్లా ఉపాధ్యక్షులు కోరా రామ్మూర్తి,మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు షేక్ మొహిద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు ఐ.వి.ఎల్. వెంకటేశ్వరరావు,బలరామరాజు, కోళ్ల అబ్బులు, కాగిత రమణ, గోవర్ధన్ సుభాష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నీకు దమ్ముంటే జనసేన టికెట్ తెచ్చుకొని మళ్లి గెలువు

- న్యాయస్థానానికి నా గురించి కాకుండా కూటమి అగ్ర నాయకులపై వెళ్లాలి
- నాకు ఎక్కడా ఒక ఇల్లు లేదు మద్యం షాపుల్లో ,పేకాటలో, కోడిపందాలలో వాటాలు తీసుకోలేదు
- ఎమ్మెల్యే బాలరాజుపై మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ధ్వజం




**బుట్టాయిగూడెం, మేజర్ న్యూస్:** నీకు దమ్ముంటే జనసేన టికెట్ మళ్లి తెచ్చుకొని గెలువు అని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు సవాల్ విసిరారు. మండలంలోని దుద్దుకూరు గ్రామంలో ఆయన స్వగృహం నందు మంగళవారం సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తెల్లం బాలరాజు మాట్లాడుతూ ఇద్దరు కూటమి నాయకులు మీ ఎమ్మెల్యే 100 కోట్లు సంపాదించాడని మాటల వల్ల పెద్ద సంభాషణ జరుగుతుందని,రాష్ట్రంలో నియోజకవర్గంలో పెద్ద చర్చ జరుగుతుందని అన్నారు.నీ బండారం మీ కూటమి నాయకులే బయటపెట్టారని చెప్పారు. కూటమి నాయకుల ఫోన్ సంభాషణ గత మూడు నాలుగు రోజుల నుండి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని అన్నారు.చిర్రి బాలరాజుపై ఆరోపణలు వచ్చాయి కాబట్టి దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించుకోవాలని తెల్లం బాలరాజు సూచించారు. న్యాయస్థానాని కి నా గురించి కాకుండా కూటమి అగ్ర నాయకుల గురించి వెళ్ళమని సూచించారు. 100 కోట్లు సంపాదించారని ప్రతిపక్ష పార్టీగా నేను కానీ వైసిపి పార్టీ గాని అనలేదని తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో దమ్ము ధైర్యం కాదని ప్రేమ ఆప్యాయత ఉండాలని పేర్కొన్నారు. తెల్లం బాలరాజు అనేది ఒక బ్రాండ్ అని అందుకే మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించాలని గుర్తు చేశారు. తన తండ్రి స్ఫూర్తితో నాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. గెలిచిన వెంటనే నాకు ఎక్కడో ఒక ఇల్లు లేదు నేను ఉండేది నా తండ్రి ఇంట్లో అని చెప్పారు. నేను ఎక్కడ మద్యం షాపుల్లో గాని బెల్ట్ షాపుల్లో పేకాటలో గాని కోడిపందాలలో గాని వాటాలు తీసుకోలేదని తెలిపారు.

## ప్రభుత్వ సేవలపై వైయస్ పాలెంలో ర్యాలీ

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్డీవో రాజు



నర్సాపురం రూరల్, మేజర్న్యూస్ : మండలంలోని వైయస్ పాలెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 200 పైగా సేవల గురించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీఓ దాసిరాజు హాజరయ్యారు. సర్పంచ్ నాగ ముత్యమాంబ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా సెల్ఫోన్ ద్వారా చేసుకునేందుకు 200 పైగా సేవలను అందుబాటులోకి తీసుకు వచ్చిందని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈసేవలు ఎట్లా సెల్ఫోన్లో ఎట్లాగఉపయోగించు కోవాలో తన సొంత ఇంటి కరెంటు బిల్లు ఈ సర్వీస్ నందు కట్టి చూపించినారు. దీనివలన ప్రతి ఒక్కరూ సర్టిఫికెట్లకి గవర్నమెంట్ ఆఫీసులు చుట్టూ తిరగవలసిన పనిలేదని మీ దగ్గర ఉన్న సెల్ఫోన్లో సేవలు ఉపయోగించుకోవచ్చునని ఆర్డీవో వివరించారు. అనంతరం హై స్కూల్ ను సందర్శించి భోజన వసతులు విద్యార్థి విద్యార్థుల్ని గురించి అడిగి తెలుసుకున్నారు. సచివాలయమునకు వచ్చిన రైతులను అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రైతు ఖాతాలకు జమ అయిన అని రైతులను అడిగారు. ప్రభుత్వ పెన్షన్లు ఇంటింటికి వెళ్లి వృద్ధులకు వికలాంగులకు అందిస్తున్నారా అని సచివాలయం సిబ్బందిని ఆరా తీశారు.అర్హత ఉండి పెన్షన్ రానివారికి పిడి డిఆర్డిఏ అధికారులతో మాట్లాడే మంజూరు అయ్యేలాగా చూడాలని ఆయన ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఐ వి వి సత్యనారాయణ, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎర్రంశెట్టి బాబులు, వీఆర్వో చిరంజీవి,సెక్రటరీ డి రాజు సిబ్బంది పాల్గొన్నారు.

## యలమంచిలిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**యలమంచిలి,మేజర్న్యూస్:**మండలంలోని యలమంచిలి, చించినాడ గ్రామాలలో మంగళవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంఎన్ పద్మావతి మాట్లాడుతూపుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు కనీసం 6 నెలల వరకు తల్లి పాలను ఇవ్వడం వల్ల పిల్లలు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, తల్లికి కూడా భవిష్యత్తులో రొమ్ము క్యాన్సర్ లాంటి వ్యాధులు సోకే అవకాశం ఉండదని గర్భిణీగా ఉన్న సమయంలో వచ్చిన శరీరక మార్పులు అధిగమించి తిరిగి పూర్వస్థితికి చేరుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్, ఐసిడిఎస్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి పనుల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలి





- నిర్మాణాలు క్రమ పద్ధతిలో వేగంగా పూర్తి చేయాలి
- ప్రజలకు,వాహనదారులకు అసౌకర్యం లేకుండా చూడాలి
- జెసి ధాత్రిరెడ్డి

**ముదినేపల్లి,మేజర్న్యూస్ :** జాతీయ రహదారి విస్తరణ పనుల క్రమంలో ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం ఇటీవల ఇస్రో విశ్రాంత ఉద్యోగి కారు కాలువలోకి దూసుకెళ్లి మృతి చెందగా ఇక్కడ పరిస్థితులను స్వయంగా సమీక్షించేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి , ఎస్పీ కె ప్రతాప్ కిషోర్ అధికారుల బృందం పరిశీలించింది . ఈ సందర్భంగా కారు ప్రమాదం జరిగిన పోలరాజ్ మురుగు కాలువను ప్రమాద సూచికలను పరిశీలించారు. అనంతరం ముదినేపల్లి సెంటర్లో రహదారి విస్తరణ పనులు ప్రమాద సూచికలు లేకపోవడం గుర్తించారు. గ్రామస్తులు , వాహనదారులు రహదారిని పరిశీలిస్తున్న జెసిని కలిసి ఇబ్బందులను దృష్టికి తెచ్చారు. పనులు ఒక క్రమ పద్ధతిలో జరగడంలేదని రహదారి అంతా బురదమయం , గుంతలు ఏర్పడడం , ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడంవల్లనే గుంతల్లో పడుతున్నారని ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇందుకు స్పందించిన జేసి వారం రోజుల్లో రహదారి విస్తరణ పనుల వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అచ్యుత అంబరీష్ , డి.ఎస్.పి శ్రావణ్ కుమార్ , సీఐ రవికుమార్ , తాహసిల్దార్ లతీఫ్ ఫాషా , ఎస్ఐ వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చేతిలో ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం

- విప్ బొలిశెట్టి శ్రీనివాస్




**తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్:** తాడేపల్లిగూడెం పురపాలక సంఘం సచివాలయం 1వ వార్డులో నిర్వహించిన ప్రజల చేతిలో ప్రభుత్వం, దేశంలోనే తొలిసారిగా ఆంధ్ర రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ ఏర్పాటు ను మంగళవారం ర్యాలీ చేసి ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వవిప్ బొలిశెట్టి శ్రీనివాస్ ర్యాలీను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలు అందించాలని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నేటి నుండి నియోజకవర్గంలో ప్రజలు లలో వాట్సాప్ గవర్నెన్స్ పై విస్తృతంగా అవగాహన కల్పించి మరింత సేవలను అందించాలని అన్నారు. ఈ వాట్స్అప్ గవర్నమెంట్ ద్వారా 550 సర్వీసులను ప్రజలు పొందవచ్చునని అన్నారు. మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, ఎమ్మార్వో సునీల్ వర్తనపల్లి కాశి, పాలూరి వెంకటేశ్వరరావు, పుల్ల బాబి, అడ్డగర్ల సూరి, చాపల రమేష్, మద్దాల మణికుమార్, నీలపాల దినేష్ యాదవ్,జనసేన నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## బెంగళూరు విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ సదస్సు

- డా బూసి వెంకటస్వామిని సత్కరించిన ఆచార్య కె.ఆశాజ్యోతి



**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి) తెలుగు శాఖాధ్యక్షులు డా బూసి వెంకటస్వామి బెంగళూరు విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కె.ఆశాజ్యోతి సాహిత్యం సమాలోచన, అంతర్జాతీయ సదస్సులో ఆచార్య కె.ఆశాజ్యోతి మాతంగి దివిటీ – పాత్రచిత్రణ అనే అంశంపై పరిశోధనా పత్రం సమర్పించారు.అంతేగాకుండా మూడవ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఇందుకుగాను సదస్సు సంచాలకులు,తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య కె.ఆశాజ్యోతి డా బూసి వెంకటస్వామిని శాలువాతో సత్కరించి, మెమోంటోతో సత్కరించారు. ఈ సందర్భంగా తెలుగు అధ్యాపకులు డా బూసి వెంకటస్వామి ని కళాశాల ప్రిన్సిపాల్ డా తిరువీధుల రాజరాజేశ్వరి,వైస్ ప్రిన్సిపాల్ టి కృష్ణ తదితర అధ్యాపకులు అభినందనలు తెలియజేసారు.

## బిడ్డకు 6 నెలలు పూర్తిగా తల్లి పాలు ఇవ్వాలి



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** తల్లి బిడ్డకు ఆరు నెలలు పూర్తిగా తల్లి పాలు ఇవ్వాలని సిడిపిఓ పద్మావతి అన్నారు. బుట్టాయగూడెంలోని 1వ అంగన్వాడి సెంటర్లోతల్లిపాల వారోత్సవాలు మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ బాలింతలకు బిడ్డ పుట్టిన అరగంటలోపు మురుపాలు పట్టించాలని అదే బిడ్డకు మొదటి టీకా అని తెలిపారు. అంతేకాక బిడ్డలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలియజేశారు. ముర్రిపాలు తాగడం వల్ల తల్లి బిడ్డల మధ్య అనుబంధాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. అనంతరం తల్లుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ కె.ఝాన్సీ అంగన్వాడి టీచర్స్,తల్లులు హాజరైయ్యారు.